रजिस्ट्री सं डी—२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి—221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | सोमवार | ११ अक्टुबर/ १५ बाद्रपद | खण्ड १७ |
| No. 1 | New Delhi | Monday | 11 October, 2010/15 Badrapad | Vol. 17 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 11 అక్టోబర్, 2010/15 భాద్రపద | సంపుటము 17 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 7th June, 2010/Chaitra, 1932 Vikruthi.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Anti-Apartheid (United Nations Convention) Act, 1981 [Act No. 48 of 1981] (2) The Anti-Hijacking Act, 1982 [Act No. 65 of 1982] (3) The Protection of Human Rights Act, 1993 [Act No. 10 of 1994] (4) The Coastal Aquaculture Authority Act, 2005 [Act No. 24 of 2005] (5) The Protection of Women from Domestic Violence Act, 2005 [Act No. 43 of 2005] and (6) The Scheduled Tribes and Other Traditional Forest Dwellers (Recognition of Forest Rights) Act, 2006 [Act No. 2 of 2007] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

F-1

# వర్ణ వివక్ష వ్యతిరేక (ఐక్య రాజ్య సమితి ఒడంబడిక) చట్టము, 1981.

## (1981లోని 48వ చట్టము)

[18, డిసెంబరు, 1981]

*వర్ణ వివక్ష నేరముల అణచివేయుటకు మరియు దండించుటకు జరిగిన అంతర్జాతీయ ఒడంబడిక తీర్మానము అమలు చేయుటకైన చట్టము.*

వర్ణవివక్షనేరముల అణచివేత మరియు దండనలపై జరిగిన అంతర్జాతీయ ఒడంబడిక చేసిన తీర్మానములను 1973 నవంబరు 30న ఐక్యరాజ్య సమితిలోని సాధారణ సభ అంగీకరించినందుననూ;

భారత ప్రభుత్వము సదరు ఒడంబడిక తీర్మానములను అంగీకరించి దానిని అమలుపరచుట కొరకు నిబంధన చేయవలసి ఉన్నందుననూ;

భారత గణరాజ్యపు ముప్పది రెండవ సంవత్సరములో పార్లమెంటు ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు విస్తరణ.

1. (1) ఈ చట్టమును వర్ణ వివక్ష వ్యతిరేక (ఐక్య రాజ్య సమితి ఒడంబడిక) చట్టము, 1981 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, యావద్భారత దేశమునకు విస్తరించును.

వర్ణవివక్షనేరముల అణచివేత మరియు దండనలపైఅంతర్జాతీయ ఒడంబడిక తీర్మానములను వర్తింపజేయుట.

2. (1) ఏదైనా ఇతర శాసనములో ఇందుకు విరుద్ధముగా ఏమిఉన్నప్పటికిని, అనుసూచిలో పొందుపరచిన వర్ణవివక్ష నేరముల అణచివేత మరియు దండనలపై అంతర్జాతీయ ఒడంబడిక తీర్మానములో కొన్ని నిబంధనలు భారతదేశములో శాసనముగా అమలు కలిగియుండవలెను.

(2) కేంద్ర ప్రభుత్వము, ఆయా సమయములందు, అధికారిక రాజ పత్రములో అధిసూచన చేయుట ద్వారా అనుసూచిలో పొందుపరచిన సదరు ఒడంబడిక నిబంధనలకు అనుగుణముగా, తగువిధముగా అనుకూలానుసరణము చేసిన ఏవేని సవరణలకు అనుగుణంగా ఆ అనుసూచిని సవరించవచ్చును.

(3) ఉప పరిచ్ఛేదము (2) క్రింద జారీచేసిన ప్రతి అధిసూచనను దానిని జారీచేసిన సాధ్యమైనంత వెంటనే పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షము- నందు వుంచవలెను.

అంతర్జాతీయ నేరములకు దండన.

3. అనుసూచిలో పొందుపరచినట్లుగా సదరు ఒడంబడిక యొక్క IIIవ అనుచ్ఛేదము క్రింద అంతర్జాతీయ నేరములకు బాధ్యత వహించు ప్రతి వ్యక్తి, మరణ దండనతో లేదా జీవిత కారావాసముతో లేదా పది సంవత్సరముల వరకు ఉండగల కాలావధికి కారావాసముతో దండింపబడవలెను మరియు జరిమానాకు కూడా పాత్రుడు కావలెను.

విశదీకరణ: ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము "IIవఅనుచ్ఛేదమునకు" గల సదరు ఒడంబడిక III వ అనుచ్ఛేదపు ఖండము (ఎ)లోని నిర్దేశము అనుసూచిలో పొందుపరచినట్లుగా ఆ ఒడంబడిక IIవ అనుచ్ఛేదపు నిబంధనలకు చేయబడిన నిర్దేశముగా అన్వయించ బడవలెను:

కంపెనీలు, వ్యవస్థలు లేదా సంస్థలచే అపరాధములు.

4. ఈ చట్టము క్రింద ఒక కంపెనీ లేదా వ్యవస్థ లేదా సంస్థచే ఏదైనా అపరాధము చేయబడిన యెడల, ఆ అపరాధము జరుగుసమయమున సందర్భానుసారముగా ఆ కంపెనీ, వ్యవస్థ లేదా సంస్థలో వ్యాపార నిర్వహణ లేదా వ్యవహారములకు ఇన్ ఛార్జిగావున్న మరియు బాధ్యత వహించుచున్న ప్రతి వ్యక్తి ఆ అపరాధము చేసినట్లుగా భావించబడవలెను మరియు తదనుసారముగా అతనిపై చర్యలు జరుపబడి, దండింపబడుటకు పాత్రుడై యుండును:

ఆయితే, ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండ అపరాధము జరిగినదని గాని లేక అట్టి అపరాధ నివారణకై తగు జాగ్రత్తలన్నియు అతను తీసుకొనినట్లు గాని రుజువు చేసినచో ఈ చట్టములో నిబంధించబడిన దండనకు అతనిని పాత్రుని చేయదు.

విశదీకరణ: ఈ పరిచ్ఛేదం నిమిత్తం "కంపెనీ" అనగా ఏదైనా నిగమనికాయము అని అర్థము. ఈ పదపరిధిలో ఫర్మ్ లేక వ్యక్తుల ఇతర అసోషియేషను చేరి యుండును.

విచారణ జరుగు స్థలము.

5. 3వ పరిచ్ఛేదము క్రింద అపరాధము చేసిన ఏవరేని వ్యక్తిని, అతనిని గుర్తించినట్టి ఏదేని స్థలములో లేదా ఈ విషయములో అధికారిక రాజపత్రములో సాధారణ లేదా ప్రత్యేకముగా ప్రచురింపబడిన ఉత్తరువు ద్వారా కేంద్ర ప్రభుత్వము ఈ విషయములో ఆదేశించినట్టి ఇతర స్థలములో ఆ అపరాధమునకై విచారణ జరుప వచ్చును.

అరెస్టు చేయుటకు లేదా అభియోగము జరుపుటకు కేంద్ర ప్రభుత్వము నుండి పూర్వ మంజూరీపొందుట.

6. కేంద్రప్రభుత్వము లేదా ఈ విషయములో వ్రాతమూలక ఉత్తరువు ద్వారా ప్రభుత్వముచే ప్రాధికారమొసగబడు అట్టి అధికారి లేదా ప్రాధికారి నుండి ముందుగా మంజూరీ పొందకుండా 3వ పరిచ్ఛేదము క్రింద ఏదేని అపరాధమునకు సంబంధించి ఏవ్యక్తిని గాని అరెస్టు చేయరాదు లేదా అతనిపై అభియోగము మోపరాదు.

ప్రత్యర్పణ చట్టము వర్తింపు నిబంధనలు. 1962లో 34వది.

7. ప్రత్యర్పణ చట్టము, 1962 ప్రయోజనముల నిమిత్తము 3వ పరిచ్ఛేదము క్రింది అపరాధము రాజకీయ స్వభావము గల అపరాధముగా పరిగణించబడరాదు.

## అనుసూచి

**(2వ మరియు 3వ పరిచ్ఛేదములను చూడుము)**

**శాసనము పలె అమలునందుండు వర్ణ వివక్ష నేరముల అణచివేత మరియు దండనలపై అంతర్జాతీయ ఒడంబడిక నిబంధనలు.**

### II వ అనుచ్ఛేదము

ప్రస్తుత ఒడంబడిక ప్రయోజనముల నిమిత్తము ఆచరిస్తున్న "వర్ణ వివక్ష నేరము" అను పదబంధము దక్షిణాఫ్రికాలో ఆచరిస్తున్న జాతిని విడదీయు, పక్షపాతము చూపించు నటువంటివే అయిన విధానాలు మరియు ఆచరణలు చేరియుండును. మరియు ఒక జాతి వర్గమునకు చెందిన వ్యక్తులపై ఏదేని ఇతర జాతి సహా వర్గ వ్యక్తులపై ఆధిపత్యము వహించి, కొనసాగించుటకు మరియు వారిని పద్ధతి ప్రకారం వేదింపునకు గురిచేయు ఈక్రింది అమానుష చర్యలకు వర్తించవలెను మరియు కొనసాగించు ప్రయోజనములకై చేయు ఈ క్రింది అమానుష చర్యలకు వర్తించును.

(ఎ) ఒక జాతి వర్గము లేదా వర్గములకు చెందిన సభ్యునికి లేదా సభ్యులకు జీవించే హక్కును వ్యక్తిగత స్వాతంత్ర్యమును,-

(i) ఒక జాతి వర్గమునకు లేదా వర్గములకు చెందిన సభ్యులను హత్య చేయుట ద్వారా;

(ii) ఒక జాతి వర్గం లేదా వర్గములకు చెందిన సభ్యులపై వారి స్వతంత్ర్య మును లేదా గౌరవమును భంగపరచుట ద్వారా లేదా వారిని వేదనకు, క్రూరమైన, అమానుషమైన హింసకు గురిచేయుట ద్వారా లేదా అగౌరవకరమైన ప్రవర్తనకు గురి లేదా దండనకు గురి చేసి తీవ్రమైన శారీరక లేదా మానసిక హానిని కలిగించుట ద్వారా;

(iii) ఒకజాతి వర్గం లేదా వర్గములకు చెందిన సభ్యులను అహేతుక అరెస్టు మరియు శాసన విరుద్ధముగా కారాగారవాసమునకు గురిచేయుట ద్వారా నిరాకరించుట.

(బి) ఒక జాతి వర్గము లేదా వర్గములకు చెందిన వారిని పూర్తిగా గాని, పాక్షికముగా గాని భౌతికముగా నిర్మూలించుట ఉద్దేశంగా పెట్టుకొని వారి జీవన పరిస్థితులపై ఉద్దేశ పూర్వకంగా ఆంక్షలు విధించుట;

* * * *

(ఇ) ఒక జాతి వర్గం లేక వర్గములకు చెందిన సభ్యులను ముఖ్యంగా వారిని బలవంతపు చాకిరికి గురిచేసి వారి శ్రమను శోషణకు గురిచేయుట;

(ఎఫ్). ఒకజాతి వర్గం లేదా వర్గములకు చెందిన సభ్యులు, వ్యవస్థలు, వారు వర్ణ వివక్షను వ్యతిరేకించిన కారణంగా, వారి మౌలికహక్కులను మరియు స్వాతంత్ర్యమును హరించుట ద్వారా, ఆ వ్యవస్థలను మరియు వ్యక్తులను హింసించుట;

## అనుచ్ఛేదము III

వ్యక్తుల, వ్యవస్థల, సంస్థల సభ్యులు మరియు రాజ్యము యొక్క ప్రతి నిధులు, సంఘటనలు జరుగుచున్న రాజ్యములో గాని, ఏదైనా ఇతర రాజ్యములోగాని నివసిస్తున్న ప్పటికీ వారు;

(ఎ) ప్రస్తుత ఒడంబడిక తీర్మానము యొక్క IIవ అనుచ్ఛేదములో పేర్కొనిన కార్యములను చేసిన, పాల్గొనిన, ప్రత్యక్షముగా ప్రేరేపించిన లేదా చేయుటకు కుట్రపన్నినపుడు;

(బి) వర్ణ వివక్షకు సంబంధించిన నేరమును చేయుటలో ప్రత్యక్షముగా దుష్ప్రేరణ చేసినపుడు, ప్రోత్సహించు లేక సహకరించునపుడు;

ఉద్దేశముతో నిమిత్తము లేకుండా వారికి అంతర్జాతీయ నేరమునకుపాల్పడిన బాధ్యతను వర్తింపజేయవలెను.